'స్వచ్ఛదనం- పచ్చదనం'ను విజయవంతం చేయాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, ఆగస్టు 2 : ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించే స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం నిర్వహణపై శుక్రవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో 5 రోజుల పాటు చేయాల్సిన కార్యక్రమాల షెడ్యూల్‌ను కలెక్టర్ ప్రకటించారు. గ్రామాలు, వార్డుల్లో వ్యర్థాలను తొలగించి పరిశుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో స్వచ్ఛదనం-పచ్చదనంపవ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందించాలన్నారు. పారిశుధ్య, వైద్య సేవలు, మంచి నీటి ట్యాంకుల క్లినింగ్, ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పచ్చదనం పెంచడానికి మొక్కలు నాటాలన్నారు. సమావేశంలో డీఎఫ్ఓ సతీశ్‌కుమార్, డీఆర్డీఓ మధుసూదన్‌రాజు, జడ్పీ సీఈఓ అప్పారావు, పంచాయతీ రాజ్ ఈఈ మాధవి, తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్, ఆగస్టు 2 : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించి, విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ పిలుపునిచ్చారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కార్యక్రమంపై శుక్రవారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, డీఈ సత్యారావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- డీఎంహెచ్ఓ కోటాచలం

విదార్థులకు అవగాహన కల్పిస్తున్న డీఎంహెచ్ఓ డాక్టర్ కొటాచలం

అర్వపల్లి, ఆగస్టు 2 : వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అక్రమంగా ఉండాలని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు. మండల పరిధిలోని తిమ్మాపురం జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులు, ప్రజలకు సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీహెచ్ఓ మాలోతు బిచ్యునాయక్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు నర్సయ్య, సూపర్‌వైజర్ లలిత, ఎంఎల్‌హెచ్‌పీ వాణి, దుర్గ, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యం

- జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో తల్లిపాల వారోత్సవాలు

మఠంపల్లి : అవగాహన ర్యాలీలో పాల్గొన్న వైద్యాధికారి సుధాకర్‌నాయక్, సిబ్బంది, ఆశ వర్కర్లు

తిరుమలగిరిలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు, వైద్య, ఆరోగ్య సిబ్బంది

నేరేడుచర్ల, ఆగస్టు 2 : తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యకరమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎన్. రాజ్యలక్ష్మి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని దిర్శించర్ల, సోమారం అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. టీచర్లు ఎలిజిబెత్, వెంకటరమణ, చంద్రకళ, సంధ్య, ఏఎన్ఎంలు జానమ్మ, సాక్షి, ఉన్నారు.

మేళ్లచెర్వు : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో మండల వైద్యాధికారి వేణుగోపాల్‌నాయక్, సూపర్‌వైజర్లు కుమారి, వినోద, రాజ్‌కుమార్ పాల్గొన్నారు. మండల పరిధిలోని హేమ్లాతండా అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన వారోత్సవాల్లో ఐసీడీఎస్ రామాపురం సెక్టార్ సూపర్‌వైజర్ హబీబున్నీ సాబేగం, ఏఎన్ఎంలు నాగేంద్ర, లత పాల్గొన్నారు.

మఠంపలి, గరిడేపల్లి, కోదాడ, తిరుమలగిరి, నాగారం, అర్వపల్లి మండల కేంద్రాలతో పాటు వాటి పరిధిలోని గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.

రైతుబీమాకు దరఖాస్తులు

మఠంపల్లి, ఆగస్టు 2 : కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకం వచ్చిన రైతుల నుంచి ఏఓ శ్రీనివాస్ శుక్రవారం రైతుబీమా దరఖాస్తులు స్వీకరించారు. ఆగస్టు 5వ తేదీ వరకు పాస్‌పుస్తకం వచ్చిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం

మేళ్లచెర్వు, ఆగస్టు 2 : మండల కేంద్రానికి చెందిన పత్తి పుల్లయ్య-మాధవి దంపతుల కుమారుడు ఈశ్వర్ ప్రసాద్ తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. చిన్నారి వైద్య చికిత్స నిమిత్తం స్థానిక ఐడీయల్ హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి శుక్రవారం రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు. కరస్పాండెంట్ ఎస్వీ రమణకుమార్, ఉపాధ్యాయులు రాజశేఖర్, నాగలక్ష్మి పాల్గొన్నారు.

తెలంగాణ యువజన సంఘం మండలాధ్యక్షుడిగా నగేశ్

చివ్వెంల, ఆగస్టు 2 : తెలంగాణ యువజన సంఘం మండలాధ్యక్షుడిగా మండల పరిధిలోని బండమీది చందుపట్లకు చెందిన చెరుకు నగేశ్ ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని ఆ సంఘ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల సమావేశంలో నగేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సఘం జిల్లా అధ్యక్షుడు పోరెల్ల విప్లవ్ కుమార్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపులి: 9182777638

మాచనపల్లి ప్రధాన వీధుల్లో చేరిన మురుగు నీరు

కుంటలు కావివి రోడ్లు!

- మురుగు నీటితో చెరువులను తలపిస్తున్న వీధులు
- విషజ్వరాల బారిన పడుతున్న గ్రామస్తులు

నూతనకల్, ఆగస్టు 2: మండల పరిధిలోని మాచనపల్లి గ్రామంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. గ్రామంలోని ప్రధాన వీధుల్లో మురుగు నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి. దీంతో ఆ రోడ్లలో వెళ్లే వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజుల తరబడి మురుగు నీరు నిల్వ ఉంటుండడంతో దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. విష జ్వరాలు, వ్యాధుల బారిన పడుతున్నామని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే మురుగు సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

జాన్‌పహాడ్ లిఫ్ట్‌ను పరిశీలించిన ఆర్డీఓ

జాన్‌పహాడ్ లిఫ్ట్‌ను పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు

పాలకవీడు, ఆగస్టు 2 : మండలంలోని గుండెబోయినగూడెం గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న జాన్‌పహాడ్ లిఫ్ట్‌ను హుజూర్‌నగర్ ఆర్డీఓ వి.శ్రీనివాసులు, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. అనంతరం లిఫ్ట్ నిర్మాణంలో భూమిని కోల్పోతున్న రైతులతో మాట్లాడి.. నష్టపరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు తాసీల్దార్ కార్యాలయంలో లిఫ్ట్ నిర్మాణం జరిగే భూముల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీదేవి, డీటీ కమలాకర్, ఇరిగేషన్ ఏఈ కొమురయ్య, దర్గారావు ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్, వైద్యాధికారి నాగిని

వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి నాగిని

నేరేడుచర్ల, ఆగస్టు 2 : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, పీహెచ్‌సీ వైద్యాధికారి నాగిని అన్నారు. పట్టణంలోని 2వ వార్డులో శుక్రవారం ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి రోగులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దగ్గు, జలుబు, జ్వరం వంటివి ఉంటే వైద్యులను సంప్రదించాలని కోరారు. కౌన్సిలర్ రణపంగ నాగయ్య, భరత్, నగేశ్, రాంరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ తోటలను సాగు చేయాలి

- జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగయ్య

దాచారంలో ఆయిల్‌పామ్ సాగును ప్రారంభిస్తున్న జిల్లా ఉద్యాన అధికారి నాగయ్య

నేరేడుచర్ల, ఆగస్టు 2 : ప్రస్తుతం మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న ఆయిల్‌పామ్ తోటలను సాగు చేసి రైతుల ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి టి.నాగయ్య అన్నారు. మండలంలోని దాచారం గ్రామంలో రైతు గార్లపాటి గోవిందారెడ్డి 10 ఏకరాల్లో సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ మొక్కల నాటింపును శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డి, ప్రాంతీయ ఉద్యాన అధికారిని అనిత, ఏఓ జావిద్, ఏఈఓ స్నేహ, పతంజలి అయిల్‌పామ్ మేనేజర్ హరీశ్, ఫీల్డ్ ఆఫీసర్ సాయి కుమార్, క్షేత్ర సహాయకుడు సురేశ్, రైతు గోవిందారెడ్డి ఉన్నారు.

సెల్‌ఫోన్లకు బందీ అవ్వొద్దు : సీఐ చరమంద రాజు

నేరేడుచర్లలో మాట్లాడుతున్న సీఐ చరమంద రాజు

నేరేడుచర్ల, ఆగస్టు 2 : నేటి యువత సెల్‌ఫోన్లకు బంధీ అవుతూ ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు అన్నారు. పట్టణంలోని స్పందన జూనియర్ కళాశాలలో శుక్రవారం సైబర్ క్రైమ్, యాంటీ డ్రగ్స్ ఫోక్స్ నేరాలపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత గంజాయికి దూరంగా ఉండాలని కోరారు. సెల్‌ఫోన్లను పక్కకు పెట్టి మానసిక, శారీరక వికాసంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఏఎస్ఐ సైదులు, కళాశాల కరస్పాండెంట్ కట్టా ప్రవీణ్ రెడ్డి, అధ్యాపకులు ఆంజనేయులు, శ్రీనివాసచారి, లింగారెడ్డి, ప్రభాకర్, సిబ్బంది ఉన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత : ఎస్ఐ సైదిరెడ్డి

చింతలపాలెం, ఆగస్టు 2 : మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్ఐ సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని తమ్మవరం జడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ అజయ్‌కుమార్

నడిగూడెం, ఆగస్టు 2 : యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ అజయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాల వలన కలిగే అనార్థాలపై శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తప్పిపోయిన విద్యార్థి ఆచూకీ లభ్యం

పాలకవీడు, ఆగస్టు 2 : తప్పిపోయిన బాలుడి ఆచూకీ శుక్రవారం లభ్యమైనట్లు ఎస్ఐ లక్ష్మీనర్సయ్య తెలిపారు. వివరాలు.. జాన్‌పహాడ్‌కు చెందిన గుత్తికొండ వెంకన్న కుమారుడు నాగచరణ్ (13) భవానీపురంలోని దక్కన్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. రెండ్రోజుల నుంచి పాఠశాలకు వెళ్లనని మారాం చేస్తుంటే తల్లిదండ్రులు మందలించడంతో గురువారం స్కూల్‌కని బయటికెళ్లి ఓ వ్యక్తి బైక్ ఎక్కి దర్గా వద్ద దిగి అదృశ్యమయ్యాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ, పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి సీసీ కెమేరాలు జల్లెడ పట్టడంతో మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో బాలుడి ఆచూకీ లభ్యమైంది. అక్కడికి చేరుకొని బాలుడిని గుర్తించి తల్లిండ్రులకు అప్పగించామని పోలీసులు పేర్కొన్నారు.

తాళం వేసిన ఇంట్లో పట్టపగలే చోరీ

నేరేడుచర్ల, అగస్టు 2 : పట్టపగలే ఇంటికి వేసిన తాళం పగులగొట్టి పట్టణంలో శుక్రవారం చోరీకి పాల్పడ్డారు. స్థానికులు, బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం వీధిలో నివాసముంటున్న రావిరాల భ్రమరాంబ ఇంటికి తాళం వేసి మందుల కోసం మధ్యాహ్నం 12:30కు మిర్యాలగూడకు వెళ్లింది. సాయంత్రం తిరిగి వచ్చే సరికి వేసిన తాళం, బీరువా తలుపులు పగుల గొట్టి 36 తులాల వెండి, రూ.10వేల నగదును ఎత్తుకెళ్లారని తెలిపింది. వెంటనే 100 నంబర్‌కు ఫోన్ చేయగా పోలీసులు వచ్చి పరిశీలించి, బాధితరాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ సైదులు తెలిపారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలని ధర్నా

నడిగూడెం, ఆగస్టు 2 : మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో సర్వే నెంబర్ 311లో గల ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలని గ్రామానికి చెందిన 30 దళిత కుటుంబాలు శుక్రవారం తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని రక్షించి, నిరుపేదలకు అందజేయాలని తాసీల్దార్ సరితకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో దళిత నాయకులు రమేశ్, తిరపయ్య, నరహరి, పెద్ద రాములు పాల్గొన్నారు.

ఎంపీడీఓను బదిలీ చేయాలని కలెక్టర్‌కు వినతి

చింతలపాలెం, ఆగస్టు 2 : మండల ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న పవన్‌కుమార్‌ను బదిలీ చేయాలని మండలంలోని 16 గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగులు, ఉపాధి సిబ్బంది వినతి పత్రం కలెక్టర్‌కు అందించినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పవన్ కుమార్ మాటలతో వేదిస్తూ, ప్రత్యేకంగా తప్పులను వెతుకుతూ, విధుల నుంచి తొలగిస్తానని భయపెడుతున్నట్లు వారు వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఎంపీడీఓ వైఖరికి విధులు నిర్వహించలేక పోతున్నామని, పవన్ కుమార్‌ను త్వరగా బదిలీ చేయాలని లేకుంటే తాము విధులకు గైర్హాజరవుతామని వినతిలో పేర్కొనట్లు చెప్పారు.

మట్టారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

స్వాతంత్ర సమరయోధుడు మట్టారెడ్డికి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నివాళి

సూర్యాపేట (పెన్‌పహాడ్), ఆగస్టు 2 : పెన్‌పహాడ్ మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తండ్రి మట్టారెడ్డి ఇటీవల మృతి చెందగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి శుక్రవారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడిగా మట్టారెడ్డి సేవలను గుర్తు చేసుకున్నారు. అదే విధంగా నారాయణగూడెం, నాగులపహాడ్ గ్రామాల్లో బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, సింగిల్ విండో చెర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతల జానకీరాంరెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు దొంగరి యుగేందర్, మాజీ ఎంపీటీసీ రేవతి తదితరులున్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే కిశోర్ పరామర్శ

తిరుమలగిరి మండలం మామిడాలలో బాణోతు లచ్యానాయక్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిశోర్

తిరుమలగిరి, ఆగస్టు 2 : మండల పరిధిలోని మామిడాల గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బాణోతు యాకూబ్‌నాయక్ తండ్రి లచ్య, గుండెపురి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ యాదయ్య, బండలపల్లి గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు జనగాం శేఖర్ కుమారుడు సాయి కిరణ్ ఇటీవల మృతి చెందారు. వారి చిత్రపటాలకు మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ శుక్రవారం నివాళులర్పించి కుటుంబాలను పరామర్శించి, ఆర్థికసాయం అందించారు. పార్టీ మండలాధ్యక్షుడు రఘుందన్‌రెడ్డి, నాయకులు వీరయ్య, కరుణాకర్, చంద్రమౌళి, భాస్కర్, సురేందర్, దయా యాదవ్, బర్లవెంకన్న, యాకయ్య పాల్గొన్నారు.

తిరులమగిరి(నాగారం) : నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామంలో బీఆర్ఎస్ యూత్ నాయకుడు బుర్రి సురేశ్‌రెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ బుచ్చిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం రూ.10 వేలు ఆర్థికసాయం చేశారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, నాయకులు అంబయ్య, బాలమల్లు, కిరణ్‌కుమార్, కూరం వెంకన్న, పీఏసీఎస్ డైరెక్టర్ కోట సోమలింగం, మల్లేశ్, వేణుగోపాల్‌రెడ్డి ఉన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి : మాజీ సర్పంచ్‌లు

మోతె : పోలీస్ స్టేషన్ ఆవరణలో మాట్లాడుతున్న మాజీ సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు పొనుగోటి నరసింహారావు

మోతె, ఆగస్టు 2 : పెండింగ్ బిల్లులను చెల్లించాలని అసెంబ్లీ ముట్టడికి బయల్దేరిన తమను పోలీసులు అరెస్టు చేయడం సరికాదని మాజీ సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు పొనుగోటి నరసింహారావు అన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు గుండాల గంగులు, గాంధీనాయక్, వెంకన్న నాయక్, చిన్న వీరస్వామి, తండా మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండల మాజీ సర్పంచ్‌లు ఆకుల వీరయ్య, బెడద కరుణాకర్, ధరావత్ దేవ, జాటోతు రవి, ధరావత్ రవిలను అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా పోలీసులు బైండోవర్ చేశారు.

ఆత్మకూర్.ఎస్, ఆగస్టు 2 : అసెంబ్లీ ముట్టడించేందుకు బయల్దేరిన మాజీ సర్పంచ్‌లను శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన వారిలో గంపల సతీశ్, గుగులోతు శ్రీను ఉన్నారు.

తిరుమలగిరి(నాగారం) : నాగారం మండలంలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచ్‌లు నాగుల్‌మీరా, బిళ్ల పుష్పమాల, పెరల సరిత, సాలయ్యను పోలీసులు అరెస్ట్ చేసి నిర్బంధించారు.

జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు గోవర్ధన్‌కు సన్మానం


గోవర్ధన్‌ను సన్మానిస్తున్న కోదాడ నియోజకవర్గ పాస్టర్లు

బొడ్రాయిబజార్, ఆగస్టు 2 : జిల్లా కేంద్రానికి చెందిన పాస్టర్ మీసాల గోవర్ధన్ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం స్థానిక సిలోయం వర్షిప్ సెంటర్‌లో కోదాడ నియోజకవర్గంలోని 6 మండలాలు, పట్టణ క్రైస్తవ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రామారావు, పట్టణాధ్యక్షుడు పాల్‌చారి తదితరులు ఉన్నారు.

సహకార సంఘాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా సహకార శాఖ అధికారి పద్మ

నేరేడుచర్ల,(గరిడేపల్లి) ఆగస్టు 2 : సహకార సంఘాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సహకార శాఖ అధికారి ఎస్. పద్మ అన్నారు. గరిడేపల్లి మండలంలోని రాయనిగూడెం పీఏసీఎస్‌ను శుక్రవారం ఆమె తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు పీఏసీఎస్‌ల ద్వారా స్వల్ప, దీర్ఘకాల రుణాలను తీసుకొని సకాలంలో చెల్లించి వృద్ధిలోకి రావాలని సూచించారు. అనంతరం అమెను సంఘం చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, సీఈఓ కనకయ్య శాలువాతో సన్మానించారు.

ఇన్‌చార్జి ఎంపీడీఓగా హరిసింగ్


బాధ్యతలు స్వీకరిస్తున్న జి.హరిసింగ్

మఠంపల్లి, ఆగస్టు 2 : మండల ఇన్‌చార్జి ఎంపీడీఓగా జి.హరిసింగ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం నేరేడుచర్ల ఎంపీడీవోగా పనిచేస్తూ మఠంపల్లికి ఇన్‌చార్జిగా వ్యవహరించనున్నట్లు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

- టీఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు తప్పెట్ల శ్రీరాములు మాదిగ

సూర్యాపేట : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు

బొడ్రాయిబజార్, ఆగస్టు 2 : ఎస్సీ వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయమని టీఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు తప్పెట్ల శ్రీరాములు మాదిగ అన్నారు. స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు పుట్టల శ్రవణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి బొడ్డు మల్సూర్, పట్టణాధ్యక్షుడు పిడమర్తి మధు, యడవెల్లి రాము, బొల్లె అశోక్, నాగయ్య, శ్రీను, బొడ్డు శ్రీను, బొల్లె పిచ్చయ్య, ఎంఎస్ఎఫ్ మీసాల శివరామకృష్ణ ఉన్నారు.

కోదాడటౌన్ : ఎస్సీ రిజర్వేషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ పట్టణంలో వెంకటేశ్వర థియేటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి మాదిగ జర్నలిస్టులు శుక్రవారం పూలమాలల వేసి మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మాదిగ జర్నలిస్టుల నియోజకవర్గ అధ్యక్షుడు తోటపల్లి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంజీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పిడమర్తి గాంధీ, జిల్లా నాయకుడు పడిశాల రఘు, చీమ శేఖర్, బుచ్చి రాములు, ఏపూరి సునీల్ పాల్గొన్నారు.

మందకృష్ణ పోరాటంతోనే ఎస్సీ వర్గీకరణ : కౌన్సిలర్ శిరీషశ్రవణ్‌కుమార్

కోదాడ : మందకృష్ణ పోరాటంతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని మున్సిపల్ కౌన్సిలర్ బెజవాడ శిరీష శ్రవణ్‌కుమార్ అన్నారు. ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి ఆంజనేయులును శుక్రవారం ఆయన శాలువాతో సన్మానించి మాట్లాడారు. నాయకులు, భగత్ చంద్రావు, సాయి, ప్రేమ్ చంద్, చింతాకు మార్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పు హర్షణ